
ప్రజాశక్తి
శుక్రవారం 22 మార్చి 2024 5
శ్రీ సత్యసాయి



ఎంపీ అభ్యర్థులపై అయోమయం

తెలుగేదేశం పార్టీలో ఇప్పటికీ పార్లమెంటు స్థానాలపై స్పష్టత రాలేదు. వైసిపి ఇప్పటికే రెండు స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. తెలుగుదేశం పార్టీలో మాత్రం ఇప్పటికీ అభ్యర్థులు ఎవరన్న దానిపై స్పష్టత రాలేదు. ఆన్‌లైన్‌లో నిర్వహించే సర్వేలో మాత్రం అనేక పేర్లు ప్రతి రోజూ వినపడుతూనే ఉన్నాయి. ఇందులో పార్టీ ఎవరిని అభ్యర్థిగా నిర్ణయించనున్నది తేలక ఆ పార్టీ శ్రేణుల్లో అయోమయం కన్పిస్తోంది.



◆ టిడిపిలో తొలగని సస్పెన్స్

◆ తేలని అనంత పార్లమెంటు అభ్యర్థి

◆ హిందూపురం పొత్తులపై మల్లగుల్లాలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ వెలువడక ముందు నుంచే టిడిపి, వైసిపిలు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేపట్టారు. ఇందులో భాగంగా విడతల వారీగా అభ్యర్థులను ప్రకటించారు. వైసిపి 14 అసెంబ్లీ, రెండు పార్లమెంటు స్థానాలకు పూర్తి స్థాయిలో అభ్యర్థులను ప్రకటించేసింది. ఇందులో అనంతపురం ఎంపీ స్థానానికి కురబ సామాజిక తరగతి నుంచి మాజీ మంత్రి శంకర నారాయణ, హిందూపురానికి బోయ సామాజిక తరగతి నుంచి శాంతమ్మను అభ్యర్థులుగా నిలిపింది. టిడిపి మాత్రం ఇంకా అభ్యర్థులను తేల్చే పనిలోనే ఉంది. 2019 ఎన్నికల్లో అనంతపురం పార్లమెంట్‌కు జెసి.పవన్‌కుమార్‌రెడ్డిని బరిలో నిలిపింది. హిందూపురానికి నిమ్మల కిష్టప్పను బరిలో నిలిపింది. ఈ రెండు స్థానాల్లోనూ టిడిపి ఓటమి చెందింది. ఈసారి ఎన్నికల్లో ఈ ఇద్దరి పేర్లు ఎక్కడా వినిపించడం లేదు. రెండు స్థానాలనూ బిసిలకే కేటాయించే అవకాశాలున్నాయని ప్రచారం నడుస్తోంది. అనంతపురం పార్లమెంట్‌కు సంబంధించి ఆన్‌లైన్ సర్వేలో బికె.పార్థసారథి, అంబికా లక్ష్మినారాయణ, ప్రొఫెసర్ రాజేష్ తదితర పేర్లు వినిపిస్తున్నాయి. ఇందులో ఎవరిని అభ్యర్థిగా టిడిపి ప్రకటిస్తుందోనన్న సందిగ్ధత కొనసాగుతోంది. ఇక హిందూపురం ఎంపీ స్థానానికి సంబంధించి పొత్తుల పంచాయితీ తెగనట్లు కన్పిస్తోంది. పొత్తుల అంశంలో టిడిపి, బిజెపి రెండూ మల్లగుల్లాలు పడుతున్నాయి. మొదట హిందూపురం పార్లమెంట్ స్థానం బిజెపికి కేటాయిస్తున్నట్టు ప్రచారం నడిచింది. ఈ మేరకు బిజెపి నాయకులు ఇద్దరు, ముగ్గురు తామే అభ్యర్థులమని ప్రకటించుకున్నారు. తరువాత టిడిపినే ఆ స్థానం నుంచి పోటీ చేస్తుందని ప్రకటించారు. బిజెపి మాత్రం తాము హిందూపురం బరిలో ఉంటామని చెబుతున్నారు. ఈ పొత్తుల వ్యవహారం మూలంగానే ఇప్పటికీ హిందూపురంలో అభ్యర్థులను ప్రకటిచడంలో జాప్యం జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఒకవేళ పొత్తులేకపోతే ఎవరు ఇక్కడి నుంచి టిడిపి అభ్యర్థి అన్న దానిపై కూడా చర్చ నడుస్తోంది. మాజీ ఎంపి నిమ్మలకిష్టప్పకు అయితే ఈసారి అవకాశం లేదన్నది స్పష్టమైంది. ఆయన కాకుంటే ఎవరిని టిడిపి ఇక్కడి నుంచి బరిలో నిలుపుతుందన్నది తెలియడం లేదు. వైసిపి ఏమో ఇక్కడ బిసి బోయ సామాజిక తరగతికి చెందిన శాంతమ్మను బళ్లారి నుంచి తెచ్చి పోటీలో పెట్టారు. ఇక్కడ ఆమెకు పోటీనిచ్చేది ఎవరన్నది చూడాల్సి ఉంది. మొత్తంగా టిడిపి పార్లమెంటు అభ్యర్థుల విషయంలో సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. రొజుకొక పేరు ఆన్‌లైన్‌లో సర్వే పేరుతో వినిపిస్తూనే ఉన్నాయి. ఇవి వచ్చినప్పుడుల్లా ఆ నాయకుల అనుయాయులు మాత్రం ఆనందపడి పోతున్నారు. తమ నాయకుడికి ఖరారైనట్టేనని సంబరపడుతున్నారు. రెండు, మూడు రోజుల్లోనే మరో పేరుతో సర్వేలో విన్పిస్తోంది. ఇందులో ఏది సత్యం, ఎప్పటికి అభ్యర్థులు ఖరారు అవుతుందోనని ఆశావహులు మాత్రం ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు.

జగన్మోహన్‌రెడ్డి చిత్రంతో చేతిగడియారాలు

◆ బాగేపల్లిలో పట్టుకున్న పోలీసులు

◆ అనంత ముఖ్యనేత గన్‌మెన్‌పై కేసు నమోదు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి



వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఫొటోతో ఉన్న చేతిగడియారం

ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లకు తాయిలాలు వేసేందుకు నేతలు సిద్ధం అయ్యారు. అందులో భాగంగా వైసిపి అధినేత వైఎస్.జగన్మోహన్‌రెడ్డి చిత్రంతో ఉన్న చేతిగడియారాలను ఓకారులో తరలిస్తూ కర్నాటక పోలీసులకు పట్టుబడ్డారు. బెంగుళూరుకు వలస వెళ్లిన ఓటర్లకు వీటిని అందించేందుకు అనంతపురం జిల్లాకు చెందిన ఓ ముఖ్య వైసిపి నాయకుడు వీటిని తరలిస్తున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. అనంతపురం నుంచి బెంగళూరుకు సిఎం జగన్ మోహన్ రెడ్డి చిత్రం ఉన్న 96 చేతి గడియారాలను తరలిస్తున్న ఫార్చునర్ కారు చిక్కబళ్లాపూర్ జిల్లా బాగేపల్లి చెక్‌పోస్ట్ వద్ద పోలీసుల తనిఖీల్లో గురువారం పట్టుబడింది. అనంతపురం జిల్లాకు చెందిన వైసిపి ముఖ్యనాయకుడు అనంతపురం నుంచి బెంగళూరుకు కారులో వాచ్‌లను తరలిస్తున్నట్లు సమాచారం. కారులో ఉన్న గన్‌మెన్ బండి నాగేంద్రపై బాగేపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఎపి31హెచ్ఇ1111 నెంబర్ గల ఫార్చ్యూనర్ కారును స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల నేపథ్యంలో అనంతపురం నుంచి వలస వెళ్లిన ఓటర్ల కోసం చేతి గడియారాలను తీసుకు వెళ్తున్నట్లు సమాచారం.



ఖాద్రీశుని ఆలయంలో ఎస్పీ మాధవరెడ్డి దంపతులు

బ్రహ్మోత్సవాలకు పటిష్ట భద్రత

ఎస్పీ మాధవరెడ్డి

ప్రజాశక్తి-కదిరి టౌన్

కదిరి పట్టణంలో జరుగబోయే శ్రీమత్ ఖాద్రీలక్ష్మి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు సంబంధించి పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని ఎస్పీ మాధవరెడ్డి పోలీసు సిబ్బందికి సూచించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై గురువారం నాడు పోలీసు సిబ్బందితో ఎస్పీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు ఎలాంటి అటంకాలూ లేకుండా భద్రతపరమైన చర్యలు చేపట్టాలన్నారు. గత అనుభవాలను పోలీసు దష్టిలో ఉంచుకుని ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. 30న జరిగే రథోత్సవ వేడుకలకు పెద్దఎత్తున భక్తులు రానున్న నేపథ్యంలో అందుకు తగ్గట్టుగా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. తొక్కిసలాట జరగకుండా భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. భక్తులతో మర్యాదపూర్వకంగా, హుందాగా మెలగాలన్నారు. వాహనాల పార్కింగ్‌ను నిర్దేశిత ప్రాంతంలోనే చేయించాలన్నారు. ఉత్సవాలు ముగిసేంత వరకు నిరంతర నిఘాను కొనసాగించాలన్నారు. అంతకు మునుపు ఎస్పీ దంపతులు ఖాద్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, వేదపండితులు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీలత, సిఐలు పుల్లయ్య, వెంకటేశ్వర్లు, మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ అపూర్వ భరత్

ఎన్నికలు సజావుగా జరిగేలా పనిచేయాలి

సబ్ కలెక్టర్ అపూర్వ భరత్

ప్రజాశక్తి-పెనుకొండ

సమన్వయంతో పని చేసి ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వభరత్ సూచించారు. పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ భవనంలో గురువారం సాయంత్రం సబ్ కలెక్టర్ అధ్యక్షతన పెనుకొండ డీఎస్పీ బాబ్‌జాన్ సైదా ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఎన్నికల కోడ్ ను కఠినంగా అమలు చేయడానికి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీమ్, వీడియో టీమ్, ఫ్లయింగ్ స్క్వాడ్, అకౌంట్ టీమ్, అసిస్టెంట్ ఎక్స్‌పెండిచర్, అబ్జర్వర్ టీమ్ తదితరులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. సబ్ కలెక్టర్ ఎన్నికల అధికారులకు నిర్దిష్ట సూచనలు చేశారు. ఎన్నికల్లో అన్ని టీంలు సమన్వయంతో పని చేసి ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని తెలిపారు. సమావేశంలో తహశీల్దార్లు, ఎంపిడిఒలు, సిఐలు, ఎస్ఐలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న మంత్రి ఉషశ్రీచరణ్

జగన్ హయాంలో సంక్షేమ పాలన : మంత్రి

పెనుకొండ : రాష్ట్రంలో జగన్ హయాంలో సంక్షేమ పాలన అందించారని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్ పేర్కొన్నారు. మంత్రి గురువారం సాయంత్రం మండలం లోని శెట్టిపల్లి గ్రామంలో పర్యటించారు. ముందుగా మంత్రికి పార్టీ శ్రేణులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె గ్రామంలో ఇంటింటికీ వెళ్లి జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా మరోమారు వైసిపిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీరాములు, ఎంపీపీ గీతారామ్మోహన్‌రెడ్డి, నాయకులు సుధాకర్‌రెడ్డి, నల్లపురెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

బెస్ట్ యూనివర్సిటీలో అంతర్జాతీయ అటవీ దినోత్సవం

గోరంట్ల రూరల్ : మండలంలోని కమ్మరవాండ్లపల్లి వద్ద ఉన్న బెస్ట్(ఇంజినీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్) యూనివర్శిటీలో గురువారం అంతర్జాతీయ అటవీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విసి డాక్టర్ ఎస్-ఎస్.బిలిగి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రకృతి, అడవులను సంరక్షించి భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అటవీ విస్తీర్ణాన్ని పెంపొందించాలన్నారు. అనంతరం డీన్‌లు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు అడవులను సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వర్సిటీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగుయువత నేత పాండురంగప్ప ఇంటి వద్ద సందడి

ప్రజాశక్తి-మడకశిర

తెలుగు యువత నాయకుడు పాండురంగప్ప జన్మదినం సందర్భంగా గురువారం రొళ్ల మండ లంలోని మల్లసముద్రం గ్రామంలో ఆయన ఇంటి వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఆయన ముం దుగా మాజీ ఎమ్మెల్యే ఈరన్న, నియోజకవర్గ టిడిపి అభ్యర్థి సునీల్‌కుమార్ సమక్షంలో కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు తినిపించారు. టిడిపి ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి పాండురంగప్పకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కుంచిటి ఒక్కలిగ రాష్ట్ర కన్వీనర్ వివిం.పాండురంగప్ప, నాయకులు అశ్వర్ధామప్ప, ఆదినారాయణ, రమేష్, నరసయ్యగౌడ్, రామన్న, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి రంగస్వామి, నాయకులు పాల్గొన్నారు.



పాండురంగప్పకు కేక్ తినిపిస్తున్న నాయకులు

టిడిపి గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

పెనుకొండ అభ్యర్థి సవితమ్మ

ప్రజాశక్తి-గోరంట్ల

సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేద్దామని పెను కొండ నియోజకవర్గం కూటమి అభ్యర్థి సవితమ్మ పిలుపునిచ్చారు. స్థానిక ఎస్ఎల్‌వి ఫంక్షన్ హాలులో గురువారం మండల కన్వీనర్ సోమశేఖర్ అధ్యక్షతన మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సవితమ్మ మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి టిడిపికి ఓటు వేసేలా అవగాహన కల్పించాలన్నారు. సిఎం జగన్ అండ్ కో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని, వారి ఆగడాలకు ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పా లని కోరారు. నకిలీ మద్యం విక్రయించి ప్రజల ఆరోగ్యా లను నాశనం చేసిందన్నారు. ఇష్టారాజ్యంగా గనులు, ఇసుక తవ్వకాలు చేపట్టి రాష్ట్ర వనరులను దోచుకున్నారన్నారు. కళ్యాణదుర్గంలో గెంటేస్తే ఇక్క డికి వచ్చిన వైసిపి అభ్యర్థి ఉషశ్రీచరణ్ మాయ మాటలు నమ్మకండని, వలస పక్షులు ఇక్కడ అభివృద్ధి చేయకపోగా దోచుకెళ్తారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి వేణు, నాయకులు సుధాకర్‌రెడ్డి, జయరామ్, బాలకృష్ణచౌదరి, శ్రీనివాసులు, ఉమర్ ఖాన్, బొబ్బిలి రామ్మోహన్, విద్యధరణి, శేఖర్ పాల్గొన్నారు.

సవితమ్మ సమక్షంలో టిడిపిలో పలువురు చేరిక

సవితమ్మ సమక్షంలో మండలంలోని కసిరెడ్డిపల్లి, వడిగేపల్లి, గుమ్మయ్యగారిపల్లి గ్రామాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు, నాయకులు టిడిపిలో చేరారు. వారికి సవితమ్మ టిడిపి కండువా వేసి ఆహ్వానించారు. కసిరెడ్డిపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజారెడ్డితో పాటు ఆయన అనుచరుల 40 కుటుంబాలు టిడిపిలో చేరారు. రాజారెడ్డికి సవితమ్మ కండవా వేసి ఆహ్వా నించారు. రాజారెడ్డి మాట్లాడుతూ టిడిపి బలోపేతం, సవితమ్మ గెలుపే లక్ష్యంగా పని చేస్తానని తెలి పారు. సవితమ్మ మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ కష్ట సుఖాల్లో అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

చంద్రబాబుతో ఉద్యోగావకాశాలు

గోరంట్ల రూరల్ : మండలంలోని గుంతపల్లి వద్ద ఉన్న నిషా గార్మెంట్స్ పరిశ్రమ వద్ద గార్మెంట్స్ లో ఉపాధి పొందుతున్న మహిళలతో సవితమ్మ సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మహిళా సాధికారత, సంక్షేమం టిడిపితోనే సాధ్యమన్నారు. మన ప్రాంతం పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందాలన్నా, మహిళలకు మరిన్ని ఉపాధి అవకాశాలు దక్కాలన్నా చంద్రబాబును సిఎం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, కమ్మవారిపల్లి సుధాకర్‌రెడ్డి, కురుమల జయరామ్, నర్సంపల్లి శ్రీనివాసులు, బొబ్బిలి రామ్మోహన్, టిడిపి, జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



పెనుకొండలో టిడిపి కరపత్రాలు పంపిణీ చేస్తున్న అభ్యర్థి సవితమ్మ

పెనుకొండలో విస్తృత ప్రచారం

పెనుకొండ : టిడిపితోనే పేదల సంక్షేమం సాధ్యమని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ పేర్కొ న్నారు. ఆమె పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నుంచి కొత్త పేట వీధి దర్గా మెయిన్ రోడ్ వరకూ ఇంటింటికీ వెళ్లి మినీమేనిఫెస్టో, సూపర్‌సిక్స్ కరపత్రాలు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో కియా పరిశ్రమ, గొల్లపల్లి రిజర్వాయర్, తాగునీరు, సీసీ రోడ్లు, తదితర అభివద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత చంద్రబాబుదే అన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో టిడిపిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీరాములు యాదవ్, జఫ్రుల్లాఖాన్, షౌకత్, దాదు, రఘు, కన్నా, ఇందాద్, నారాయణస్వామి, రాధ పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పండి

ప్రజాశక్తి-మడకశిర

రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిన వైసిపి ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో గట్టిగా గుణపాఠం చెప్పా లని నియోజకవర్గ టిడిపి పరిశీలకురాలు పర్వీన్‌తాజ్ పిలుపునిచ్చారు. పార్టీ అధిష్టానం డాక్టర్ సునీల్ కుమార్‌ను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిందని ఆ నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచిం చారు. పట్టణంలోని పెనుకొండ రోడ్డులో ఉన్న పార్టీ కార్యాలయంలో గురువారం ఆమె ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే ఈరన్నతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఐదేళ్లలో రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేసిన జగన్ ప్రభుత్వాన్ని దించడానికి ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉన్నారన్నారు. ఏ గ్రామానికి వెళ్లినా మహిళలు హారతులతో బ్రహ్మరథం పడుతున్నారని, డాక్టర్ సునీల్‌కుమార్ భారీ మెజారిటీతో గెలవడం తథ్యమన్నారు. నియోజకవర్గంలో పలువురు టికెట్ ఆశించారు, అయితే అధినేత చంద్రబాబు యువకుడు, డాక్టర్ అయిన సునీల్‌కుమార్‌కు అవకాశం కల్పించారని, అతడిని గెలిపించ డం మనందరి బాధ్యత అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కూటమి 140 సీట్లకు పైగా గెలిచి ప్రభుత్వం ఏర్పా టు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో కుంచిటి ఒక్కలిగ రాష్ట్ర కన్వీనర్ వివిం. పాండురంగప్ప, రాష్ట్ర రైతు కార్యదర్శి కెఎన్ పల్లి సురేష్, ఆదినారాయణ, అశ్వర్థామప్ప, రామకృష్ణ యాదవ్, క్రిష్టప్ప, రమేష్, టిడి పల్లి మంజునాథ్, రామన్న, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యోగాలు రావాలంటే టిడిపి గెలవాలి

నిరుద్యోగులకు ఉద్యోగం రావాలంటే టిడిపితోనే సాధ్యమని, కావున ప్రతి ఒక్కరూ టిడిపిని ఆదరించాలని నియోజకవర్గ పరిశీలకురాలు పర్వీన్ తాజ్, అభ్యర్థి సునీల్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఈరన్న తెలిపారు. వారు మండలంలోని గౌడనహళ్లి పంచాయతీ తురకవాండ్లపల్లి గ్రామంలో ప్రచారం చేశారు. ముందుగా స్థానికులు సునీల్‌కుమార్‌కు కంబళిని బహూకరించారు. ముఖ్యఅతిథి పర్వీన్‌తాజ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆదరణ చూస్తుంటే ఎన్నికలు ఎప్పుడు వస్తాయా? పోలింగ్ ఎప్పుడు జరుగుతుందా టిడిపిని గెలిపిద్దామని ఉత్సాహంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో కుంచిటి వక్కలిగ రాష్ట్ర కన్వీనర్ వివిం పాండురంగప్ప, రామకృష్ణయాదవ్, అశ్వర్థామప్ప, ఆదినారాయణ, బొజ్జప్ప, ఎస్ఎం.క్రిష్టప్ప, కెఎం పల్లి సురేష్, టిడి పల్లి మంజునాథ్, రమేష్, రామన్న పాల్గొన్నారు.



ప్రచారంలో ఈరన్న, సునీల్‌కుమార్‌కు కంబళి ఇచ్చిన గ్రామస్తులు

న్యాయవాదుల సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి-పెనుకొండ

న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తానని పట్టణ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుల, ఉపాధ్యక్షులు జి.మదన్‌మోహన్‌రెడ్డి, బి.మోహన్‌నాయక్ తెలిపారు. పట్టణ బార్ అసోసియేషన్ నూతన కమిటీని గురువారం సాయంత్రం బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారి, సీనియర్ న్యాయవాది బి. అబూబకర్ ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ ఎపి బార్ కౌన్సిల్ నిబంధనల మేరకు పెనుకొండ బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించామన్నారు. నూతన అధ్యక్షులుగా జి.మదన్‌మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా బి.మోహన్‌నాయక్, సెక్రటరీగా జి.శరత్‌బాబు, జాయింట్ సెక్రటరీగా వైసి.అశ్వర్థనారా యణ, కోశాధికారిగా డి.రాజేష్‌నాయక్, గ్రంథాలయ సెక్రటరీగా ఎస్.విశ్వనాథ్‌నాయక్, కార్యవర్గ సభ్యు లుగా జి.దయానందరెడ్డి, సిఆర్.నాగార్జున, వి.ధర్మేంద్రరెడ్డి, బి.కృష్ణమూర్తి, బి.శ్రీరాములును ప్రకటించారు. నూతనగా కార్యవర్గాన్ని న్యాయవాదులు, వారి సహాయకులు సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు టి.చంద్రశేఖర్‌రెడ్డి, ఎం.భాస్కర్‌రెడ్డి, ఆర్.శ్రీకాంత్‌రెడ్డి, పి.సుదర్శన్‌రెడ్డి, కమలాకర్‌రెడ్డి, ఎం.నాగేశ్వరి, ఎల్.విశ్వనాథ్, ఎండి.ఆసిఫ్, ఎం.శ్రీనివాసులు, వై.లక్ష్మీనారాయణ, పి.రమేష్‌బాబు, వి.సుబ్రమణ్యాం, న్యాయవాద సహాయకుల ప్రెసిడెంట్ బాషా పాల్గొన్నారు.



పట్టణ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



టిడిపిలోకి చేరిన వారితో కందికుంట వెంకటప్రసాద్

వైసిపి నుంచి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-కదిరి టౌన్

వైసిపి నుంచి టిడిపిలోకి చేరిక లు జోరందుకున్నాయి. గురువారం కదిరి రూరల్ మండలం చలమకుంట్లపల్లికి చెందిన 30 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపి నియోజకవర్గం ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో టిడిపి చేరారు. ఓబుల రెడ్డి, ఆనంద్ రెడ్డి, పెద్ద వెంకట్ రెడ్డి, నూర్ ఖాన్, భానుప్రకాష్ రెడ్డి, హరినాథ్‌రెడ్డి, శివారెడ్డి, పి.గంగిరెడ్డి, శేఖర్ రెడ్డి, ప్రకాష్, లక్ష్మణ్, ప్రతాప్, లక్ష్మణ్, వేమనంద, ఆంజనే యులు, హరి, రాజేష్, రఫీ, కక్కయ్య, ఎస్.రమేష్, అంజి, బి.దొడ్డప్ప, రవి, వెంకటరమణ, దేవా, మంజు, నాగప్పలకు కందికుంట టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలుగు మండల అధ్యక్షుడు హరి, నర్సిరెడ్డి, శ్రీనివాసులు, గోవర్ధన్ నాయుడు, బాబు, పురుషోత్తం నాయుడు, దొడ్డప్ప, పుల్లారెడ్డి, మాధవరెడ్డి, జయానాయుడు పాల్గొన్నారు.

23న పంచాయతీలో వేలంపాట

అమరాపురం : 2024-25 సంవత్సరానికి సంబంధించి అమరాపురం మేజర్ పంచాయతీ పరిధిలో వారపు సంత, బస్టాండ్ దినసరి సంత, జంతువధశాల హక్కు పొందేందుకు శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో వేలం పాట నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి భాస్కర్, ఇఒఆర్‌డి నాగముని తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వారు రూ. 10వేలు డిపాజిట్ చేసి పాల్గొనాలని వారు తెలిపారు.

నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్‌కు నివాళి

మడకశిర : టిడిపి హయాంలో నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌గా పని చేసిన గుంటుపల్లి నాగేశ్వరరావు మృతి పట్ల గురువారం ఆ సామాజిక వర్గం సంఘం నాయకులు సంతాపం వ్యక్తం చేశా రు. నాగేశ్వరరావు టిడిపి క్రమశిక్షణ కమిటీ సభ్యులుగా పనిచేశారు. నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ జిల్లా సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

హంస వాహనంపై శ్రీవారు

కదిరి టౌన్ : కదిరి పట్టణంలోని శ్రీమత్ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం 3వ రోజు శ్రీవారు తిరువీధుల్లో హంస వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. వాహనం ముందు చెక్కభజనలు కోలాటాలు నత్యాలు చేస్తూ ముందుకు సాగారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు శుక్రవారం నాడు సింహ వావాహనంపై శ్రీవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.



హంసవాహనంపై ఊరేగుతున్న శ్రీవారు

ప్రజాశక్తి
www.prajasakti.com



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

అన్నదానం

ధర్మవరం టౌన్ : యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు, ఆత్మీయట్రస్టు చైర్మన్ శెట్టిపి జయచంద్రారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా అనాధవృద్ధులకు అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. శెట్టిపి జయచంద్రారెడ్డి కుటుంబసభ్యులు గురువారం మండలంలోని గొట్లూరు అనాధాశ్రమంలో ఉన్న వృద్ధులకు అన్నదానంతోపాటు దుస్తులను అందజేశారు.

టీడీపీలో పలువురు చేరిక

కొత్త చెరువు : కొత్త చెరువులోని బీసీ కాలనీలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి సమక్షంలో దాదాపు 200 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలోకి చేరాయి. వీరికి టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె మాట్లాడుతూ జగన్ రెడ్డి ప్రభుత్వ విధానాలతో జనం విసిగిపోయారన్నారు. ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు టిడిపికి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో టీడీపి అభ్యర్థి అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు , జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పత్తి చంద్రశేఖర్, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ వాణి శ్రీనివాస్, మాజీ సర్పంచి మాణిక్యం బాబా, శివ, స్వర్ణలత, కిరణ్, రాహుల్, డిపో భాస్కర్, సుబ్రహ్మణ్యం, విశ్వనాథ్, కట్లమండి భాష, మాధవి, రాధమ్మ, నాగేంద్ర ప్రసాద్, సబిరా, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పంట రుణాలు రెన్యువల్ చేసుకోండి

గాండ్లపెంట : మండలంలోని రైతులు సకాలంలో తమ పంట రుణాలు రెన్యువల్ చేసుకోవాలని సింగిల్ విండో అధ్యక్షులు ఎస్పి హైదర్, సిఇఒ షామీర్‌బాషా కోరారు. ఈ మేరకు వారు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రైతులు తమ పంట రుణాలకు కేవలం వడ్డీ మాత్రమే చెల్లించి రెన్యువల్ చేసుకోవాలన్నారు. రైతులు 1బి అడంగల్, రెండు పాస్ పోటోలు జిరాక్స్‌తో కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

నేడు టెక్నికల్ కోర్స్ పరీక్షలు

కొత్తచెరువు రూరల్ : టెక్నికల్ కోర్సులైన డ్రాయింగ్, ఎంబ్రాయిడింగ్ లోయర్ గ్రేడ్, హయ్యర్ గ్రేడ్ పరీక్షలను శుక్రవారం నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి ఒక ప్రకటన తెలిపారు. 22వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఈ పరీక్షలు నిర్వహించనున్నామని, గతంలో దరఖాస్తు చేసుకున్న వారు హాల్ టికెట్లను ఆన్లైన్ ద్వారా డౌన్లోడ్ చేసుకుని పరీక్షలకు హాజరు కావాలని సూచించారు. అభ్యర్థులు పరీక్షకు ఒక గంట ముందు హాజరుకావాలని హాల్ టికెట్ తో పాటు ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆధార్, పాన్ కార్డు లేదా డ్రైవింగ్ లైసెన్స్ తమ వెంట తీసుకొని పరీక్షకు హాజరుకావాలని సూచించారు.

శ్రమదానం

ముదిగుబ్బ : మండల కేంద్రంలోని ఎస్ డి ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వల్లించేర్లోపల్లి గ్రామంలో గురువారం శ్రమదానం చేశారు. రోడ్డు మరమ్మతులు చేశారు. గుంతలు పడిన రోడ్డు కి మట్టిని వేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ తారకేశ్వర్, ఎన్ఎస్ఎస్ పిఒ సురేష్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రచారాలకు రేషన్ డీలర్లు దూరంగా ఉండాలి

బత్తలపల్లి : చౌక దుకాణాల డీలర్లు రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో, ప్రచారాల్లో పాల్గొంటే ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తప్పవని తహశీల్దార్ శివశంకర్ నాయక్, ఎంపీడీవో శివనాగప్రసాద్ హెచ్చరించారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మండలంలోని డీలర్లు. ఎండీయూ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిఎస్‌డిటి శారద, రెవెన్యూ సిబ్బంది, మండలంలోని డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

కడప జిల్లా కాంగ్రెస్ ఇన్‌ఛార్జిగా బాలాజీ మనోహర్

ప్రజాశక్తి-హిందూపురం

కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఇన్‌ఛార్జిగా హిందూపురం పట్టణానికి చెందిన బాలాజీ మనోహర్‌ను పిసిసి అద్యక్షురాలు షర్మిళ గురువారం నియమించారు. ఈ సందర్భంగా బాలాజీ మనోహర్ మాట్లాడుతు కడప జిల్లా వ్యాప్తంగా పార్టీ గెలుపు కోసం శ్రమిస్తామన్నారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

ముదిగుబ్బ : మండల కేంద్రంలోని ఎరువుల విత్తనాల లైసెన్స్ కలిగిన దుకాణాలను వ్యవసాయ కమిషనర్ కార్యాలయం గుంటూరు సిబ్బంది గురువారం తనిఖీలు చేపట్టారు దుకాణ దారులు పాటించాల్సిన విత్తన నాణ్యత, ఎరువులు తదితర అంశాలపై అవగాహన కల్పించి రికార్డులు పరిశీలించారు ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆఫీస్ ఎడిఎ శ్రీనివాసచార్యులు, శివరామకృష్ణ, సత్యనారాయణ, ఎఒ నరసింహులు, ఎఇఒ షరీఫ్, శ్రీనాథ్, దుకాణదారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలను పాటించాలి

ముదిగుబ్బ : ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని ఎంపిడిఒ నాగశేషాచలరెడ్డి ఆదేశించారు. ఈ మేరకు ఆయన మండలంలోనిసంకేపల్లి, గాండ్లవారిపల్లి ,జొన్నల కొత్తపల్లి గ్రామ సచివాలయాలను సందర్శించి సిబ్బందికి వాలంటీర్లకు పలు ఆదేశాలు జారీ చేశారు.

కోడ్ కూసినా రంగు మారలా..?

ప్రజాశక్తి - చిలమత్తూరు

ఈ నెల 16 వ తేదీన ఎన్నికల కోడ్ అమలు లోకి వచ్చింది. కోడ్ అమలు లోకి వచ్చి 5 రోజులు అవుతున్నా స్థానిక అధికారులు మేల్కొనలేదు. ఎన్నికల నిబంధనలు అమలు చేయల్సిన అధికారులు విధినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మండల పరిధిలోని కోడూరు,వీరాపురం ఆర్‌బికె కేంద్రాలతో పాటు ఆయా సచివాలయాల పరిధిలో ఉన్న ఆర్‌బికె కేంద్రాలపై వైసిపి రంగులను అధికారులు తొలిగించనే లేదు. ఎవరూ పట్టించుకోరనుకున్నారో లేక రంగువేయాలంటే ఎక్కువ ఖర్చు అవుతుంది అనుకున్నారో తెలియదు కాని అలాగే వదిలేశారు. ఇప్పటికైన స్పందించి మండల వ్యాప్తంగా ఆర్‌బికెలపై ఉన్న వైసిపి రంగులను తొలిగించి ఎన్నికల నిబందనలు అమలు చేస్తారో లేక నిబందనలు తుంగలో తొక్కుతారో వేచి చూడాలి..



రైతుభరోసా కేంద్రానికి ఉన్న వైసిపి జెండా రంగు



ఎమ్మెల్యే అభ్యర్థి పాల్గొన్న సమావేశంలో పాల్గొన్న వాలెంటీర్ (వృత్తంలో ఉన్న వ్యక్తి)

వైసిపి సేవలో వాలంటీర్లు

ఎన్నికల నిబంధనలు బేఖాతరు

ప్రజాశక్తి కదిరి టౌన్

ఎన్నికల నిబంధనలను కదిరి పరిధిలోని వాలెంటీర్లు అతిక్రమిస్తున్నారు. వైసిపి నాయకుల సేవలో వారు మునిగితేలుతున్నారు. గురువారం కదిరి రూరల్ మండలం ఎర్రదొడ్డి పంచాయతీలో వైసిపి కార్యకర్తల ఆత్మీయసమావేశం ఏర్పాటు చేశారు . ఈ సమావేశానికి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆ గ్రామ వాలంటీర్లు గౌతమ్ నాయక్, సోమశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. వీరిపై చర్యలు తీసుకోవాలని ప్రతిపక్ష పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.

గడ్డివాములు అగ్నికి ఆహుతి.. రూ. 2 లక్షల నష్టం

ప్రజాశక్తి-గోరంట్ల రూరల్

గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో మూడు గడ్డివాములు అగ్నికి ఆహుతై రూ. 2 లక్షల వరకూ నష్టం వాటిల్లిన సంఘటన గురువారం మండలంలోని శిరగంవాండ్లపల్లి వద్ద చోటు చేసు కుంది. బాధితులు తెలిపిన వివరాలు.. శిరగంవాండ్లపల్లి గ్రామానికి చెందిన నరసన్నగారి వెంకటశివ, బోయ గంగరత్న గ్రామ సమీపంలో మొక్కజొన్న, వరిగడ్డి వాములు ఏర్పాటు చేసుకున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు తెల్లవారుజామున నిప్పు పెట్టడంతో 10 బండ్ల గడ్డి అగ్నికి ఆహుతైంది. అందులో రైతు వెంకటశివకు చెందిన మొక్కజొన్న గడ్డి 4 బండ్లు, వరిగడ్డి 2 బండ్లు, మహిళా రైతు గంగరత్నకు చెందిన 3 బండ్ల మొక్కజొన్న గడ్డి, 2 బండ్ల వరిగడ్డి పూర్తిగా కాలి బూడిదైంది. పక్కనే ఉన్న మొక్కజొన్న పంటలో కూడా నిప్పు పెట్టినా కొంతవరకూ కాలి పోయే సరికి స్థానికులు గమనించి ఆర్పి వేయడంతో పంట నష్టం తగ్గింది. లేదంటే రెండెకరాల్లో మొక్కజొన్న పంట అగ్నికి ఆహుతయ్యేది. అగ్నిప్రమాదంపై గ్రామస్తులు సమాచారం ఇవ్వడంతో పుట్టపర్తి ఫైర్ స్టేషన్ సిబ్బంది అగ్నిమాపక యంత్రంతో సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని బాధితులు తెలిపారు.

మద్యం ప్యాకెట్లు సీజ్

హిందూపురం : పట్టణంలో సెబ్ పోలీసులు, టూ టౌన్ పోలీసులు గురువారం విస్తృత దాడులు నిర్వహించి, కర్నాటక మద్యం పాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సెబ్ సిఐ రాజశేఖర్ గౌడ్ అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. పట్టణ పరదిలోని పోచనపల్లి నుండి హిందూపురం వచ్చే రహదారిలో పెన్నా నది వంతెన వద్ద ఎస్ఐలు రామప్రసాద్, కమలాకర్ వారి సిబ్బందితో దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో రెండు ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి, 12 బాక్సుల కర్నాటక మద్యం స్వాధీనం చేసుకుని, బెంగళూరు సోమానహళ్లికి చెందిన రాకేష్‌ను అరెస్టు చేశామన్నారు. అదే విధంగా లేపాక్షి మండలం మామిడాకుల పల్లి క్రాస్ వద్ద వాహనాలను తనఖీ చేస్తుండగా ఒక వ్యక్తి పల్సర్ ద్విచక్ర వాహనంలో సంచిలో 4 మద్యం బాక్సులను తీసుకుని వస్తుండగా వాటిని స్వాధీనం చేసుకుని, వాహనం సీజ్ చేసి, వ్యక్తిని అరెస్టు చేశామన్నారు. పట్టణంలోనిరెండవ స్టేషన్ పరిధిలో గురువారం వాహనాలను తనఖీ చేస్తుండగా ఒక స్కూటీలో ఇద్దరు వ్యక్తులు గోనె సంచిలో మద్యం తీసుకోస్తుండగా పోలీసులను చూసి వాహనం వదిలి వెళ్లి పోయారు. వాటిని పరిశీలన చేయగా కర్నాటక మద్యంగా గుర్తించారు. వాహనంతో పాటు మద్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో తనిఖీలు

పుట్టపర్తి రూరల్: శ్రీ సత్యసాయి జిల్లా పోలీసులు అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లోని చెక్ పోస్టలలో గురువారం ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలు-2024 పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. జిల్లాలో మోహరించిన కేంద్ర సాయుధ పోలీసు బలగాలతో పాటు స్థానిక పోలీసులు, అన్ని మండల కేంద్రాల్లో వాహనాలను తనిఖీ చేశారు. జిల్లాలోకి ప్రవేశించే బోర్డర్ చెక్‌పోస్టు మార్గాల్లో తనిఖీలు చేపట్టారు. అంతేకాకుండా.రహదారులు, ప్రధాన కూడళ్లలో వెళ్తున్న బస్సులు, లారీలు, కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు ఇలా ప్రతి వాహనాన్ని వదలకుండా పోలీసులు తనిఖీలు చేశారు.

గూడ్స్‌షెడ్ కొట్టాలలో కార్డెన్ సెర్చ్

ధర్మవరం టౌన్ : పట్టణ సమీపంలోని గూడ్ షెడ్ కొట్టాలలో గురువారం టూటౌన్ సిఐ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది కార్డెన్ సెర్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా అనుమానితుల ఇళ్లలో సోదాలు నిర్వహించారు. ప్రదానంగా టీడీపీ మాజీ కౌన్సిలర్ రాళ్లపల్లి బావమ్మ కుమారుడు రాళ్లపల్లిబాబు ఇంటిలో కార్డెన్ సెర్చ్, నిర్వహించారు. ఎన్నికలలో ఎలాంటి గొడవలకు వెళ్లకుండా ప్రశాంతంగా జీవించాలని సూచించారు. చిన్నచిన్న సమస్యలతో గొడవలు పడినా, గొడవలు సృష్టించినా చర్యలు తప్పవన్నారు. ఎవరైన ఇతర ప్రాంతాలకు వెళ్లితే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. అంతేకాకుండా ఎవరైన కొత్తవ్యక్తులు కనపడితే వెంటనే పోలీసులకు ఫోన్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందిపాల్గొన్నారు.

ఆర్‌డిటి ఎఫ్‌సిఆర్‌ఎను రెన్యువల్ చేయాలి

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

కరువు జిల్లా అయిన ఉమ్మడి అనంతపురంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఆర్‌డిటి ఎఫ్‌సిఆర్‌ఎను వెంటనే కేంద్ర ప్రభుత్వం రెన్యువల్ చేయాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ మానిటరింగ్ సభ్యుడు పైపల్లి గంగాధర్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ విదేశాల నుంచి దాతల సహకారంతో 50 ఏళ్లుగా రాయలసీమ జిల్లాలతో పాటు తెలంగాణలో కూడా ఆర్డీటీ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఫాదర్ ఫెర్రర్ స్థాపించిన ఈ సంస్థ ఉచితంగా విద్య, వైద్య, గృహ నిర్మాణం, పర్యావరణ పరిరక్షణ తదితరవాటిని ఎంతో అభివృద్ధి చేస్తోందన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బడుగు బలహీన వర్గాల కోసం ప్రభుత్వాలు సైతం చేయని అభివృద్ధి ఆ సంస్థ చేపడుతోందన్నారు. దేశ విదేశాల దాతలు నిధులు అందించాలంటే ఎస్‌సిఆర్‌ఎ ప్రతిఏటా కేంద్రం చేయాల్సి ఉంటుందన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాదిమంది ఆ సంస్థ పై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. 50 ఏళ్ల రెన్యువల్ చేస్తున్న కేంద్రం ప్రస్తుతం రెన్యువల్ చేయకుండా అడ్డుపడుతోందన్నారు. నిధులు రాకుంటే బడుగు బలహీన వర్గాలు ఎంతో నష్టపోతాయన్నారు.

ధర్మవరం టౌన్ : ఆర్డీటీకి నిధుల విషయంలో లైసెన్సును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈనెల 31వతేదీలోగా రెన్యూవల్ చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రేగాటిపల్లి వరదరాజులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం వరదరాజులుతోపాటు ఎమ్మార్పీఎస్ నాయకులు సుబ్బారావుపేట గాద్రి, సురేశ్ బాబు తదితరులు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవో వెంకటశివారెడ్డికి అందజేశారు.

ఎన్ని కూటములు కట్టినా వైసీపీదే విజయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కొత్తచెరువు

.రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి తమను ఓడించాలని కూటమి కట్టాయని వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులే తమని గెలిపిస్తాయని పుట్టపర్తి ఎమ్మెల్యే డి శ్రీధర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం కొత్తచెరువులో కొండకింద కాలనీ. కమ్మ పాలెం, వడ్డెర కాలనీ, పుట్టపర్తి రోడ్డు, బీసీ కాలనీలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పార్టీలకు కులాలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీపీ గాయత్రి రెడ్డప్పరెడ్డి, జడ్పిటిసి గంగాదేవి శంకర్, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచి రాధా నాగరాజు, వైసిపి నాయకులు పాదయాత్ర వాల్మీకి శంకర్, సూరి, ఎల్లప్ప ,శ్రీనివాసులు ప్రభావతమ్మ, కృష్ణమూర్తి, సోము, అశోక్, టౌన్ కన్వీనర్ ముద్దల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో డి. శ్రీధర్‌రెడ్డి

అందరికీ సమన్యాయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

రాష్ట్రంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేయడమే వైసిపి ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తన స్వగృహంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పదవ వార్డుకు చెందిన 30 కుటుంబాలు టిడిపి నుంచి వైసిపిలోకి చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అందరికీ పార్టీ కండువా కప్పి వైసిపిలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలె మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, పదవ వార్డ్ కౌన్సిలర్ పెనుజూరు నాగరాజు, పదో వార్డ్ ఇన్‌ఛార్జి కృష్ణాపురం జమీర్, కృష్ణాపురం సహిన్సలా, 10వ వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



పార్టీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

కల్తీ కల్లు విక్రయాలపై చర్యలు చేపట్టండి : కెవిపిఎస్



తహశీల్దార్ కార్యలయం ముందు కెవిపిఎస్ నాయకుల నిరసన

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పట్టణం, రూరల్ మండల వ్యాప్తంగా జరుగుతున్న కల్తీ కల్లు వ్యాపారాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ డిమాండ్ చేశారు. కల్తీ కల్లుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తు గురువారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేసి, తహశీల్దార్ కు వినతిని ఇచ్చారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతు కొంత మంది కల్లు వ్యాపారులు టిఎఫ్‌టిసి, టిసిఎస్ అనుమతులు తీసుకుని, పెద్దపెద్ద తొట్టిలు ఏర్పాటు చేసుకుని, అందులో నీరు వదిలి కల్తీ కల్లును తయారు చేసి విక్రయిస్తున్నారన్నారు. ఇది తెలిసినప్పటికి సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. చాలామంది దళితులు కల్లు తాగి పిచ్చోళ్ళుగా తయారవుతున్నారన్నారు. వెంటనే అధికారులు స్పందించి కల్తీ కల్లుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు శీన, రాజప్ప, నారాయణ, మల్లయ్య, సునీతమ్మ,సరస్వతమ్మ పాల్గొన్నారు.

కందికుంట ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - తలుపుల

మండలంలోని సబ్బనగుంత పల్లిలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్, భవిష్యత్ గ్యారెంటీ, మినీ మేనిఫెస్టోలోనిఅంశాలను ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిని ఆదరించాలని కోరారు.



కందికుంటను సన్మానిస్తున్న నాయకులు

రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన లహరి

ప్రజాశక్తి ముదిగుబ్బ

మండలానికి చెందిన చిగిచెర్ల గురు ప్రసాద్, నగరత్నమ్మ, దంపతుల కుమార్తె లహరి రెండు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైంది. ఇటీవల వచ్చిన ఎస్ఐ ఫలితాల్లో ఎస్ఐగా ఎంపికై ట్రైనింగ్ లో ఉండగా ఆమెకు మరో ప్రభుత్వ ఉద్యోగం వరించింది బుధవారం రాత్రి విడుదలైన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఫలితాల్లో ఓపెన్ క్యాటగిరిలో పోస్ట్‌లో లహరి బ్రేక్ ఇన్స్పెక్టర్‌గా ఎంపికైంది. లహరి మరో ప్రభుత్వ ఉద్యోగం సాధించడంతో తల్లిదండ్రులతో పాటు కాలనీవాసులు శుభాకాంక్షలు తెలిపారు



లహరి

సిఎఎ అమలును వ్యతిరేకించాలి : కాంగ్రెస్

ప్రజాశక్తి-హిందూపురం

రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమైన, కొత్త పౌరసత్వ చట్టం సిఎఎను అమల్లోకి తేకుండా ప్రజలందరూ వ్యతిరేకించాలని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సమద్ షాహీన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతు కేంద్రంలో ఉన్న బిజెపి 2014 నుండి రెండు పర్యాయాలు కేంద్ర పీఠాన్ని అధిష్టించి మత వివక్షతో దళిత, బడుగు, బలహీనవర్గాలు, మహిళలకు వ్యతిరేకంగా చట్టాలు చేస్తోందని విమర్శించారు. భారత రాజ్యాంగ మిచ్చిన మత స్వాతంత్ర్యపు ప్రాథమిక హక్కును కాలరాస్తూ హిందూత్వాన్ని నిరంకుశంగా వ్యాప్తిచేసే పలు దుర్మార్గపు విధానాలతో పదేళ్లగా దేశాన్ని అధోగతి పాలు చేసిందన్నారు. పౌరసత్వ సవరణ 2019 ప్రకారం పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ తదితర దేశాల నుండి వచ్చిన కాందిశీకులకు ఈ పౌరసత్వ సవరణ చట్టం వర్తించదని, ఎన్నికలకు ముందు సిఎఎ చట్టంతో ప్రభుత్వం నోటిఫై చేసిందని అన్నారు. ఇతర దేశాల నుండి భారతదేశానికి వచ్చిన ముస్లిమేతరులకు మాత్రమే పౌరసత్వం ఇస్తారని దీనర్థమన్నారు. బిజెపి ప్రభుత్వానికి ముస్లిములపై ఎంత వివక్ష ఉందో అర్థమవుతుందన్నారు. సిఎఎ పౌరసత్వ నోటిఫికేషన్ చట్ట రూపంలోకి వచ్చిన అమలు జరపబోమని ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలు కేరళ, తమిళనాడులతోపాటు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాలు సిఎఎను అమలును వ్యతిరేకిస్తున్నాయని అన్నారు. పలురాష్ట్ర ప్రభుత్వాలు బిజెపి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నా, మన రాష్ట్రంలో వైసిపి, టిడిపి, జనసేనలు సిఎఎను, బిజెపిని వ్యతిరేకించకుండా నోరెత్తకపోవడం తీవ్ర విచారకరమన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపిని, బిజెపికి మద్దతిచ్చే పార్టీలను ఓడించడం ప్రతి పౌరుడి లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని గౌరవించే ప్రతి ఒక్కరూ, విద్యావేత్తలు, ఉద్యోగులు, విద్యార్థి, మహిళా సంఘాలు, వామపక్ష ప్రజాతంత్ర శక్తులు ఏకమై జనజాగతి కలిగించే బాధ్యతను చేపట్టి, పౌరుల మధ్య మత కల్లోలాలను రెచ్చగొట్టే సిఎఎను వ్యతిరేకించాలన్నారు. దానిని తెస్తానంటున్న బిజెపిని, బిజెపికి వత్తాసు పలికే పార్టీలను 2024లో జరిగే ఎన్నికల్లో ఓడించాలన్నారు. రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని, మత వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

నవరత్నాలతో ప్రజలకు లబ్ధి

కదిరి టౌన్ : వైసిపి ప్రభుత్వం తీసుకువచ్చిన నవరత్నాల పథకంతో ప్రజలందరికీ లబ్ధి చేకూరిందని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ పేర్కొన్నారు. ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి అధ్యక్షతన గురువారం కదిరి రూరల్ మండలంలోని ఎర్రదొడ్డి గ్రామపంచాయతీ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, పేదలకు సంక్షేమం జగనన్నతోనే సాధ్యమన్నారు. రాష్ట్ర ప్రజల కోసం మరో నాలుగు రోజుల్లో నవరత్నాల కంటే మెరుగైన మేనిఫెస్టోని జగనన్న విడుదల చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి, లీగల్ సెల్ జోనల్ ఇన్‌ఛార్జి లింగాల లోకేశ్వర రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ లింగాల మధుసూదన్ రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు : పట్టణంలోని నిజాం వలి కాలనీలోని ఉమర్ మజీదులో ఏర్పాటుచేసిన ఇఫ్తియార్ విందు లో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ పాల్గొన్నారు. అనంతరం మసీదులో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పరికి సాధిక్ భాష, మున్సిపల్ కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి ఎన్నికల ప్రచారం

తలుపుల : మండల పరిధిలోని వేపమానిపేట పంచాయతీలో గంజివారి పల్లి, బోయపల్లి, కొత్తపూలవాండ్ల పల్లి, గుర్రంగుండ్ల వారి పల్లి గ్రామాలలో వైసిపి అభ్యర్థి మక్బూల్ గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను రెండవసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. 14 ఏళ్ల పాలనలో చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి పాలనకు, జగన్ పాలనకు తేడాను గమనించి ప్రజలు నిర్ణయం తీసుకోవాలని కోరారు.

బత్తలపల్లి : సంక్షేమం, అభివృద్ధికి పాటుపడుతున్న సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకుందామనిధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని బత్తలపల్లి టీచర్స్ కాలనీ, వలైన వీధి, మైనార్టీ కాలనీ, మారుతినగర్, తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కోటి సుధ, వైసిపి మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, నాయకులు రాంభూపాల్‌రెడ్డి, బగిరి బయపరెడ్డి, కోటి నరేష్ కుమార్, కోటి గోపినాథ్, కోటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చట్ట విరుద్ధమైన పనులకు స్వస్తి పలకండి

ధర్మవరం టౌన్ : ప్రజలు చట్ట విరుద్ధమైన పనులకు స్వస్తిపలికినప్పుడే ప్రశాంతమైన జీవితం సాగుతుందని వన్‌టౌన్ సిఐ సుబ్రమణ్యం తెలిపారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని కేశవనగర్లో ఫుట్ పెట్రోలింగ్‌ను నిర్వహించారు. అనంతరం ఇంటింటా తిరిగి తనిఖీలు చేపట్టారు. సార్వత్రిక ఎన్నికలలో భాగంగా అక్కడ ఉన్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎవరైనా కొత్తవ్యక్తులు అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.



కాలనీలో పర్యటిస్తున్న సిఐ, ఎస్ఐ, సిబ్బంది

అరాచక పాలనకు స్వస్తి పలుకుదాం : పల్లె

ప్రజాశక్తి బుక్కపట్నం

వైసిపి ప్రభుత్వ అరాచక పాలనకు స్వస్తి పలుకుదామని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం మండల కేంద్రంలోని సుందరయ్య కాలనీ, శివాలయం కాలనీలో మాజీ మంత్రి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం చేపడుతున్న అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పుట్టపర్తి సమన్వయకర్త పత్తి చంద్రశేఖర్, సామకోటి ఆదినారాయణ, మండల కన్వీనర్ మల్లిరెడ్డి, జంగం వెంకట్రాముడు, మాజీ సర్పంచి సాకే యశోద, లావణ్య గౌడ్, గోపాలపురం గంగాధర్, సంజీవ రాయుడు, కరణం శ్రీరాములు,దాసరి శ్రీనివాసులు, తెలుగు యువత నాయకులు సుధీర్, సతీష్ రాయల్, మంజునాథ్,మన్సూర్, తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి క్రైమ్ : అరాచక పాలన అంతమొందించడానికి కూటమి నాయకులు, కార్యకర్తలు ఎన్నికల్లో సైనికుల్లా పనిచేయాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం టిడిపి కార్యాలయంలో టిడిపి, జనసేన నాయకుల కార్యకర్తల సమన్వయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లెతోపాటు కూటమి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి, పివికెఇ విద్యాసంస్థల చైర్మన్ పల్లె వెంకటకృష్ణకిషోర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ గెలుపే లక్ష్యంగా ఈ ఎన్నికలలో పోరాడాల్సి ఉందన్నారు. ఓటర్లకు టిడిపి మేనిఫెస్టోలోని అంశాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్లు రామాంజనేయులు, విజయకుమార్, మైలే శంకర్, వలపు శ్రీనివాసులు, రామకృష్ణ, మలిరెడ్డి, జైచంద్ర, జనసేన కన్వీనర్లు మేకల ఈశ్వర్, జయరాం, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న పల్లె రఘునాథరెడ్డి